# "గాఢానురాగము."

నరిశిపురం వేంకట తిరుపతి పట్నాయక్ గారు

"సహజ గ్రామ్య కవి"

ఇదొక చిన్నకథ లెండి. ఇదంతా నిజంగా జరిగిందంటే నమ్ముతారో నమ్మరో! మాదొక పల్లెటూరుపట్నం, పల్లెటూరుపట్నం అంటే పల్లెలలోనికెల్లా పెద్దది, పట్నాలలోనికెల్ల చిన్నది. పదకొండువందలయిళ్లుంటాయి. మావిశ్వనాథంకి నాకు చాలాస్నేహం, స్నేహం అంటే స్నేహం కాదు . . అంతరంగిక మిత్రులము. యిది జరిగినట్లు నాతో చెప్పినాడు. ఆమాదిరిగానే కార్బన్ తీసినట్లుమనకి జేస్తున్నాను. మావిశ్వనాథం చిన్న తమ్ముడికి కూడా విశ్వనాథం అనేపేరు పెట్టేరు. వాళ్లయితేనేం మేమైతేనేం విశ్వం అని ముద్దుగా పిలవడం అలవాటు. పదునెనిమిది దాటి పందొమ్మిదోయేట ప్రవేశించాడు. అంటే రెండవ మైనార్టి ప్రథమ పాదంలో దూరేడు. అయితే ఒకటిలెండి, విశ్వం అనలే 1935 సెప్టెంబరులోనే 1936 అగష్టుగా చలామణీఅయేమనిషి. క్రొత్త సెంటుగాని, సబ్బుగాని, బట్టగాని, జోడుగాని, క్రాఫింగుగాని, యేదైన దిగిందీఅంటే చిరాలో మనవాడిపేరే ముందుగా యెక్కేది.

అంతకుముందు నాలుగురోజుల క్రిందటనే గారడీవాళ్లువచ్చి మావూళ్లో మంచినీళ్ల బావి గట్టుపై బసవేశారు. గారడీవాళ్లయితేనేం, కాపాళ్లయితేనేం, జాలార్లయితేనేం, జగ్గలాళ్లయితేనేం, మాలాళ్లయితేనేం, నిజంగా వాళ్లయందున్న అమాయకపు మహత్తరశక్తి యిప్పటి నవనాగరిక M. A. B. A. L. M. P. వాళ్లయందుండదన్నా అని మీతో నేను చెప్పడమంటే సూర్యునకు టార్చిలైటు (Tarchlight) చూపించినట్లే. నాకంతగా అనుభవంలేకపోయినా మావాడు వాళ్లతమ్ముని ముచ్చటచెపుతూ కండ్లవెంబడి దుఃఖభాష్పములు రాలుస్తుంటే ఓదార్చిన ముచ్చటగనుక మీతో మనవిజేస్తున్నాను.

మన ప్రస్తుత కథానాయకుడు ఎక్కువభావ లేకపోయినాభావకవికూడాను. కొన్ని వ్యాసాలు పత్రికలకు వ్రాస్తూవుండేవాడు. దమ్మిడైనా రాకపోయినా, ఒకనాటి సాయంకాలం లుంగీ పోసికొని, హాఫ్‌షర్టుతొడిగి కాంపట్టు తలకుచుట్టి బయుల్దేరేడు బుగ్గను కిళ్లీ వేశాడు సిజరుసిగరెట్టు ముట్టించి చంకను "నెఅజాణ" పెట్టుకొని కూనిరాగం తీస్తూ ఆమంచినీళ్ల బావి గట్టుపై క్రొత్తగాకట్టించిన చపటాదగ్గర కూర్చొనుటకై వెళ్లేడు. అంతలో గారడీవాళ్ల పిల్ల నవయవ్వనవతి, సుకుమారి కాకపోయినా, సుకుమారియని చెప్పకతప్పదు. ఎంచేతనంటే కుందనపుఛాయ గల్గి, అంగసౌష్ఠవము సరిగావుండి మరునిచేతిబంతియైన కాంత సుకుమారిగాని, గుమ్మడిబోలె వ్రేలు చూపెట్టిన చచ్చినట్లు యింటిలోముగ్గిన కాంత సుకుమారికాదని నానమ్మకము. ఆమె యీరేవుకే మంచినీళ్ల బిందెపట్టుకొని వచ్చినది. నీరు ముంచుటలో బిగించికట్టియున్న రవికె పిగిలినది. మనవాడి కండ్లుమాత్రం నెఅజాణనుదాటి యీమెపై వ్రాలియున్నవి. ఆమెను చూచిగాబోలు బేడిసచేపలు మునిగి సిగ్గుచే దాగొనుచున్నవి. యీసమయమున గగనవీధిని సంచరించడమూ మానడమూ అను సంకోచమున చంద్రుడు ఒకచో నిలువబడి సాధ్యమైనంత వరకు సారంగమచ్చను దాచుకొనజూచుచున్నాడు. [illegible]లుపై వ్రాలిన తుమ్మెదలు కలువలను బ్రతిమాలు

చున్నవి. చక్రివాకాలుజాడలేనేలేదు. గాలితో కదుపుచున్న కెరటాలు తొందరగా ఒడ్డునజేరి మాయమగుచున్నవి. ఇదంతయుచూచిన మా విశ్వం విశ్వాన్ని మరిచాడు. మరల తెలివితెచ్చి కొని పాత్రము చదువ ప్రారంభించాడు. నష లేదు. పులుస్టాపు పెట్టాడు. లేచాడు మరల కూర్చున్నాడు వెళ్లబోయి ఆగాడు, వుద్దేశ్యం గ్రహించలేము. భావకవేమో, ప్రకృతిలో లీనమైనాడు, యెలాఅయినా పరిచయం గలిగించుకుందామని మెల్లగాపోయి "పాపం రవిక చినిగిపోయింది!" అని తొందరగాఅని వూరుకున్నాడు. ఆమె తెల్లబోయిచూచి వూరుకొంది, మనవాడి గుండె దడదడ కొట్టుకొనసాగినా ఆనంద సంద్రంలో తేలియున్నాడు, బసదగ్గరకు పోయిందాపిల్ల. మరల మనవాడు అలోచనలోదిగినాడు వెళదామాయని చూచాడు. తుదకు మెల్లగా రెండడుగులుముందుకువేస్తూ వెనక్కొక అడుగు వేస్తూ వెళ్లేడు, యింతలో దూరప్రదేశమునకు గారడీచేయుటకుపోయిన అక్కటివారు రేపటికి గానిరామని అర్ధశేరుబియ్యము యేమేవోయిచ్చి పంపించినారు. విశ్వం డెందమానందమంది ధైర్యమునకు తావిచ్చినది. అప్రక్కనేవున్న ఒకరాతిపై కూర్చొని "నీపేరమ్మాయ్" అని అంటూ చూచి చూడనట్లు తలదించాడు.

"బాలంకి అండీ" అని గాంధర్వస్థాయిని సున్నితంగా చెప్పింది.

విశ్వ—యీవేళ మీవాళ్లు రారంట?
బాల—ఔనండి.
విశ్వ—నీవుయిచ్చట వక్కతవేగాబోలు పాపం?
బాల—...............!
విశ్వ—మీవాళ్లక్కడికెందుకు వెళ్లారు?
బాల—గారడీ చేయడానికండి.
విశ్వ—(నేను బాగా యిక్కడ గారడీ చేయవచ్చును) నీకు పెండ్లయిందా!
బాల—కాలేదండి.
విశ్వ—ఇంతవరకేల కాలేదు పదునాలుగేడులు దాటినవిగదా? శారదాయాక్టు నుండేనా?
బాల—కాదండి, పెండ్లంటే యింతవరకు నాకు నచ్చలేదు, నచ్చదు.
విశ్వ—అయ్యో! యింక నీయవ్వనమంతా అడవిగాచిన పువ్వు మేనా? యెంతమాట, వివాహానంతరమనుభవింపవలసిన సౌఖ్యం నీకేమీ తెలియకయిట్లనుచున్నావుగాని, దానిని చవిజూచిననే యీప్రపంచము, సౌఖ్యము, సర్వమూ, లేకున్న అంతయు సున్న తెలిసినదా?
బాల—అదేమో మీరు చెప్పినది నాకంతగా తెలియ లేదండి!
విశ్వ—సరీగా వింటేనే జెప్తాను అటుపై నీకిష్టములేకున్న మానవచ్చును.
బాల—..............,
విశ్వ—యీరాత్రింతయు నీవొక్కతెవేకదూ!
బాల—ఔనండి నాకు భయంగా వుంది.
విశ్వ—సరే! నీకు భయ మెంతమాత్రము వలదు నేనిక్కడేవుండి వుదయం పోతాను.
బాల—ఆ!
విశ్వ—నేను...యిచ్చటనే అంటే నీవద్దనేపరుండివేకువనే లేచిపోతాను రేపుమీవాళ్లు వెళ్లిపోవస్తారుకదా
బాల—ఆ! మీకు యింటిదగ్గర పనిలేదా!
విశ్వ—నాకు యెన్నిపనులున్ననూ నీవిషయమై అన్నియు వెనుకపెట్టి నీపని ముందుగా నెరవేరుస్తాను తెలిసిందా?

ఆసమయమున లేతగులాభి రేకుధిక్కరించు

నా మెయుధరమకరి అప్పుడేపూచిన మల్లెమొగ్గలాగు చిరునవ్వు నవ్విందామె. విశ్వం అనుసరించేను. పిల్లగాలి వీస్తుంది, ఆప్రక్కనే యున్న లేతచిగుళ్ళచే పెంపొందు కన్నెమామిడిగున్నపై "కన్నీటికెరటాల వెన్నెలేలా నిట్టూర్పు గాడ్పులో నెత్తావియేల" అంటూ కోవెల యిమిటేషన్ చేస్తుంది. విశ్వం ఆ ఆరవ బాణాన్ని చూచి చూచి ఒక్కసారి చేతులందుకొని తల వకప్రక్కకు వంచి చిన్న నవ్వునవ్వి "ప్రేయసీ! యే చిసిగిన రవికెలోనుండి నానయనపరిచారము తెగిలినన్ను మోహింపజేసి నీవంక కీక్షించవో అట్టె యెప్పుడూ బాయని నీచక్రిహాకాలు గిఱ్ఱునతిరుగుచూ చలనములేని నీబంగరు బొంగరములుతోనా హృదయము నదిమి పట్టియుంచిన అదియే నేజెప్పబోవు కథకు రెండవరంగముఅంటూ బిగియార కౌగలించుకొనగా పెదవులకు పెదవులుకలిసినవి, ఆనందం, పరమానందం, బ్రహ్మానందం, అధికానందం, అమితానందం, గాలిచే అంతకు ముందే ద్వారమున కడ్డముగా యీతాకులచాప పడియున్నది, యిర్వురకు స్మృతి లేనంతఆనంద మయంలో యుంది లోకం.

ఆహా! యెంతలో యెంత భీకరరూపం దాల్చింది ప్రేమకాంత!

ఆరాత్రి గడిచింది మరునాడు పగలుకూడా కలుసుకున్నారు, యిట్లు పదిహేను దినములు గడిచినవి, వాళ్లు అక్కడ బసయెత్తివేయుట తటస్థించినది. బాలంకి కేమియు తోచుటలేదు విధిలేక వెళ్ళిపోయినది. అయినా ప్రతినగా అయిదు దినములు సైకలుతో ఆగ్రామము వెళ్లేడు పంతనమే, పిదప కొద్దిగ జ్వరముచే నాలుగురోజులు వెళ్ళలేకపోయినాడు. బాలంకి యెదురుచూచుటచే కండ్లు కాయలుగాచు చున్నవి. ఫలితము లేమ కృసుగుకొను చున్నది, రాత్రి పదరియు పగలు హారము పూర్తిగా మానివేసినది, కారణము యెవరికి తెలియదు, తనలో తానేమేమో గొణుగుకొను చున్నది, కాలాన్ని తిడుతుంది. తనకు జ్యోత్స్నాపరిదర్శనమైన విశ్వాన్ని మరల తనివిదీర యెప్పుడు చూతునా అన్నపిశాచమావహించినది. ఆసంగతి బాహ్యంగా విచారింపలేకపోయినా మదనబాణ భిన్నమైన హృదయాన్ని హృదయంతోనే పోట్లాడించుచున్నది. ఇట్లుమరి నాల్గుపూర్తిదినములు దాటినవి. ఇదంతయూ యున్మాదంగా మారింది. పిచ్చిపిచ్చి కేకలుమొదలు పెట్టింది గంతులారంభించింది. అపూరిఅమ్మలక్క లందరూ, మదనపిచ్చని వూహించి తక్కిన వాళ్ళతో చెప్పారు. వాళ్లు ఆమె మేనత్తకుమారుడు ఇంటిలోనే వున్నందున నాడేగాంధర్వ వివాహం చేసి ఆరాత్రి రెండవపెండ్లి చేశారు. ఆమె మనోవాక్కాయ కర్మంబులతో నేమీ జరుగలేదు కాని పిచ్చిమాత్రి మెక్కువయింది గ్రహించలేకపోయినారు చీటికి విశ్వం మాటికి విశ్వం. చీమ చిటుక్కుమన్న విశ్వం. అంతేగాని వేరుశబ్దం లేదు సినీమాభ్రమలాగు ప్రతినిర్జీవప్రతిమల్ని కౌగలించుకోవడం మొదలెట్టింది. ఆపూరిలో ఒకభావకవి "కవియెరుగనిది రవియెరుగడ" న్నట్లు అంతాగ్రహించి పలువిధములైన ప్రశ్నలు వేసి సంగతంతా నిరూపించి "అదిగో విశ్వం వచ్చుచున్నా డన్నాడు" ఏడీ! యేడీ! మావిశ్వం వచ్చాడా! అని అశ్వంలా పరుగెత్తుట మొదలు పెట్టింది వాళ్ళంతా కలసి యేదో వూహించుకొని మెల్లగా విశ్వాన్ని తీసికొని వచ్చారు ఆమెచూచి పరుగెత్తుకొని పోయి ఒక్కసారి కౌగలించుకొంది, పిచ్చి బాగా కుదిరింది రెండురోజు లున్నాడు ఆ రెండు దినములు మా

మూలుగా మంచిమనిషివలె నున్నది. విశ్వంవెళ్ళి పోయినాడు. మరల పిచ్చి లేచింది. అంతవాళ్ళూ తా, మనస్సే ప్రధాన మనిన్నీ, జాతిభేదము లుండనక్కర్లేదనిన్నీ, పెండ్లిచేసుకుంటే బాలంకి నిచ్చేదమనిన్నీ, కబురంపినారు, విశ్వం కండ్లార "న...ం...ఘ...ం, అన్న అక్షరాలు చూచి నట్లు ధిక్కరించాడు వాళ్ళప్రార్థన. ఏమిచేయు టకు తోచక మాగ్రామములో నామెను విడిచి వెళ్ళిపోయినారు. ఆమెపోయి విశ్వంకాళ్ళు వేళ్ళు పట్టి బ్రతిమాలింది దీనంగా వేడింది నన్ను వేశ్య గానుంచియైనా ప్రేమింపమన్నది, అల్లరిభరింప లేక ప్రేమపీడి గుండె దిట్టంచేసుకొని ఆమెప్రా ర్థన తిరస్కరించేడు. కంటికి నేలకు ఒకేధారగా ఏడ్చి మరల వేడింది. గట్టిగా తన్ని యింటిలో నికిపోయి గడియవేశాడు. అయ్యో యెంతకఠిన హృదయుడైనది! కవులకు కఠినహృదయముండ దని లోకులు నుడువుదురే! కాలం మంచిదికా దంటారా! "కాలము మంచిదిగాదన నేలా? జగమెప్పుడొక్కటే యుగమందున్, కాలో నిజ మెరిగిన సంశీలుండైనన్......" పండితులు కవులు తుదకు చదువరులూ వూహించుకోవల సినదే. ఆతాపుతో ఆమెపడిపోయినది తలకు పెద్దదెబ్బతగిలి నెత్తురువరదయై శరీరమంతా తడు పుచున్నది. సిగమిడి వాడ లోకబాంధవుడీ దృశ్యము చూడలేక అప్పుడే పశ్చిమదిశ ప్రవే శించినాడు చీకటి బాగుగా క్రమ్మినది చిన్నచి నుకులుకూడా పడుచున్నవి ఆమె పదుగెత్తుచు న్నది యిదంతయు మావిశ్వంచూచి కండ్లవెంట నీరుగార బుద్ధిమరల్చుకొని వెంటపడ్డాడు, ఆమె అలాగుపోయి మాయమైంది వెదకినా కనుపించ కుండినందులకు విచారించి యింటికివచ్చి పక్క చేరాడు, తెల్లవారిననూ నిద్దురపట్టలేదు. ఉద యం యెనిమిదో ఘంటవరకి ఔరరెక్క బలసిన చెరక నూతిదగ్గరకు చాలమంది పోయి చూచు చున్నారు విశ్వంకూడా వెళ్ళేడు చూచి హా! యని నేలపడ్డాడు అందరూ యింటికి తీసుకొని వచ్చారు స్మృతి తప్పకొని అపవిత్ర దేహాన్ని తలచుకొని, తెలిసి తెగకోసిన యానిర్మలప్రే మను తలంచి దుఃఖించి హృదయాన్ని తిట్టుకొని పశ్చాత్తాప పడి కొలదిగంటలలోనే ఆమెనుచేరి ఆమె మనస్సు శాంతిచేశాడు. యిది గాధాను రాగమని నేనుగ్రహింప గలిగేను.

(అటువంటివారి కంకితం)

తప్పులులేని కవిత్వము
ముప్పున బడరాని తనువు, మృదునృతంబున్
గప్పని ప్రసంగముండునె
చెప్పితినిది కవులు కరుణసేయగవలయున్

(అందరికి క్షమాపణ కోరుచున్నాను)

# బొజ్జయ్యదాసు భోగం

నడిమింటి గుంపస్వామిగారు.

క

'నవ్వులతోట' వారి శంకరం తాతగారిని జూచి, బొజ్జయ్యదాసుగారిని చూడక్కర్లేదు. అన్ని విషయాల్లోను అతనికి ఇతనికీ అణుమాత్రం తార తమ్యములేదని చెప్పొచ్చు. కాని ఒక్క విషయం లో దాసుగారు, శంకరం తాతని మించేరు ఏమిటంటారా! శంకరం తాత బొజ్జ బిందెలా గుంటే, యితందిజాడీలాగుంటుంది. అంతే! దాసు గారి తక్కిన అవయవాలన్నీ బొజ్జ కనురూప్యంగా ఉన్నాయి! మనిషి ఆజానుబాహుడు! మాంచి